ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -110 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 7 ఆగస్టు 2026

# వైసీపీకి చెక్ పెట్టడానికి రెండు నిమిషాలు చాలు





జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని

రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తున్న వైకాపా

డిఎస్పీపై కావాలనే నానా యాగీ చేస్తున్నారు

పొగాకు రైతుల వద్దకు వెళ్లి హంగామా చేశారు

రైతన్నల పొలాలను ధ్వంసం చేసి..వారిని క్షోభ పెట్టారు

జగన్ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలి

కేబినేట్‌లో మంత్రులతో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**
జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. కానీ రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్పీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరూ గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్పీపై మిగతా 2లో.



# రైతుల కోసం రూ.23,731 కోట్ల 'గోబర్‌ధన్' పథకం

కేంద్ర క్యాబినెట్ ఆమోదం -పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్

సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యంసీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర

కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం -గ్రామీణ ఉపాధి, పెట్టుబడులకు ఊతం

**ఢిల్లీ ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**
వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో 'గోబర్‌ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది.2026-27 నుంచి 2035-36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, మిగతా 2లో.

# యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్

యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం

ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు

పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం




**ఢిల్లీ ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**
డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు-2026'ను మిగతా 2లో.

# ఏపీ ప్రతిపాదన వెనక్కి

పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్..

పర్యావరణ ప్రతిపాదనను వెనక్కి పంపిన కేంద్రం

ఈఏసీ నివేదికల ఆధారంగా నిర్ణయం

ట్రిబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు

పొరుగు రాష్ట్రాల ఆందోళనలను గుర్తుచేసిన కేంద్రం

సీడబ్ల్యూసీ అనుమతులు తప్పనిసరని సూచన

**ఢిల్లీ ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. మిగతా 2లో.



# దిశ బిల్లు ఉపసంహరణ

ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లుల ఉపసంహరణ

యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం

రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు

కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు

అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపు

వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**
పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మిగతా 2లో.



# మైనారిటీ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ

మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్

ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణను పరిశీలించిన మంత్రి




# సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ 1

: పీఎంవో సమీక్షలో వెల్లడి

9 కీలక అంశాల ఆధారంగా కేంద్ర హోం శాఖ మూల్యాంకనం

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరుకు ప్రత్యేక ప్రశంసలు

ఫిర్యాదుల కోసం 1930 నంబర్‌కు డయల్ చేయాలని ప్రజలకు సూచన




**ఢిల్లీ ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**
సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) 'ప్రగతి' సమీక్షలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన మూల్యాంకనంలో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాల సైబర్ సెక్యూరిటీ బ్యూరోల పనితీరును తొమ్మిది కీలక పారామితుల ఆధారంగా విశ్లేషించి ఈ ర్యాంకును ఖరారు చేసింది. స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ా4జ) ఏర్పాటు, ఇ-జీరో ఎఫ్ఐఆర్ మిగతా 2లో.

## అసమానతలు ఉన్నంత కాలం

# రిజర్వేషన్లు కొనసాగాలి

రిజర్వేషన్లను అంబేద్కర్ దృక్పథంలో చూడాలని సూచన

లబ్ధి పొందిన వారు కోటా వదులుకోవాలని పిలుపు

రిజర్వేషన్లపై భగవత్ కీలక వ్యాఖ్యలు.

రిజర్వేషన్ల అమలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని హితవు

అసమానతలు తగ్గితే కోటా అవసరం తగ్గుతుందని వివరణ

**ఢిల్లీ ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**
రిజర్వేషన్లపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజంలో అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే వాటి వల్ల ఇప్పటికే మిగతా 2లో.



# నేడు నేతన్న సేవలో

## చేనేతలకు రూ.25 వేల సాయం

'నేతన్న సేవలో' పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల సాయం

చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో సీఎం చేతుల మీదుగా పథకం ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్ల ప్రయోజనం

ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే పింఛన్లతో పాటు పలు సంక్షేమ పథకాల అమలు

చీరాల పర్యటనలో నేతన్నలతో ముఖాముఖి భేటీ కానున్న సీఎం చంద్రబాబు



## రైతుల కోసం రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం

**మొదటిపేజీ తరువాయి**

వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి.సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది.

కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది.సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్‌ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

# ఏపీ ప్రతిపాదన వెనక్కి

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది.

ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది.

రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

## సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ 1

**మొదటిపేజీ తరువాయి**

అమలు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్ బాధితులకు తిరిగి నగదు ఇప్పించేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ వినియోగం, సహ్యోగ్-సమన్వయ పోర్టళ్ల వాడకం, సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌ల పర్యవేక్షణ, సామర్థ్య పెంపుదల వంటి కార్యక్రమాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా తెలంగాణ ఈ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.

దేశంలోనే తొలిసారిగా ా4జ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పరిధిలోని కేంద్ర వేదికలను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రత్యేక ప్రశంసలు అందుకుంది.

ప్రజలు ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ సూచించింది. ఫిర్యాదుల పరిష్కారం, నష్టపోయిన డబ్బును తిరిగి పొందడంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రత్యేకంగా 87126 65600 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, సైబర్ బాధితులకు వేగంగా అండగా నిలవడం వంటి నిరంతర చర్యలే తెలంగాణకు ఈ ఘనతను సాధించిపెట్టాయి.

## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది.ప్రస్తుతం యూపీఐ సహా కొన్ని డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) వసూలు చేయకుండా చట్టపరమైన నిబంధన ఉంది. తాజా సవరణతో ఆ నిబంధన తొలగనుంది. దీంతో భవిష్యత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశం ఏర్పడింది.ప్రస్తుతం ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై సేవా రుసుములు అమల్లో ఉండగా, యూపీఐకి మాత్రం మినహాయింపు ఉంది. కొత్త బిల్లుతో ఆ పరిస్థితి మారనుంది.అయితే ఈ ఛార్జీలు సాధారణ వినియోగదారులపై కాదు. నిర్దిష్ట పరిమితికి మించిన యూపీఐ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులు, వ్యాపార సంస్థలకే వర్తించే అవకాశం ఉందని సమాచారం. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, మౌలిక సదుపాయాల సంస్థలకు ఆదాయం సమకూర్చడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.

ఛార్జీల శాతం, ఏ స్థాయి లావాదేవీలకు వర్తిస్తాయనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు తర్వాత స్పష్టత ఇవ్వనున్నాయి.

## అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాలి

**మొదటిపేజీ తరువాయి**

సామాజికంగా, ఆర్థికంగా ఎదిగిన వారు స్వచ్ఛందంగా ఆ ప్రయోజనాలను వదులుకోవాలని సూచించారు.ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యువత అడిగిన ప్రశ్నలకు భగవత్ సమాధానాలు ఇచ్చారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఎంతకాలం కొనసాగాలనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ఈ అంశాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దృక్పథంలో చూడాలని అన్నారు.రిజర్వేషన్లు రాజకీయ కారణాలతో కాకుండా సామాజిక కారణాలతో అమల్లోకి వచ్చాయని భగవత్ చెప్పారు. సమాజంలో వివక్ష ఉన్నంత కాలం వాటి అవసరం ఉంటుందని తెలిపారు. సంక్షేమ చర్యలు నిజాయతీగా అమలు చేసి సామాజిక అసమానతలు తొలగించిన రోజే రిజర్వేషన్ల అవసరం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.రిజర్వేషన్ల ద్వారా ఇప్పటికే ఎదిగిన వారు తమ సమాజంలోని ఇంకా వెనుకబడిన వారికి అవకాశం కల్పించేలా కోటాను వదులుకోవాలనే ఆలోచనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి ఆలోచన ఇప్పటికే కొందరిలో కనిపిస్తోందని చెప్పారు. అలాంటి భావనను ప్రోత్సహించాలని సూచించారు.రిజర్వేషన్ల అమలును రాజకీయాలకు అతీతంగా చూడాలని భగవత్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకోవడం వల్ల సమాజంలో విభేదాలు పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. వాస్తవానికి సామాజిక ఐక్యత కోసం తీసుకొచ్చిన వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు.ఇటీవల పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్లపై చర్చ మళ్లీ మొదలైన వేళ భగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్?'

### కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం..

**ఢిల్లీ ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**

జంతర్‌మంతర్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్‌లపై చేపట్టిన ఆందోళనల తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్లాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్ణయించింది. సెప్టెంబర్ నుంచి 'క్యా బోల్తీ పబ్లిక్?' పేరుతో దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటించారు.

ఛత్రపతి శంభాజీనగర్‌లో జరిగిన రెండు రోజుల జాతీయ కోర్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత దిప్కే మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.

దేశంలో విద్య పూర్తిగా వ్యాపారంగా మారిందని దిప్కే విమర్శించారు. మొదటి తరగతి ప్రవేశానికే రూ.లక్షల ఫీజులు, భారీ విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యతరగతి, ఉద్యోగ కుటుంబాలు పిల్లలను చదివించడం భారంగా మారిందన్నారు. ఉన్నత విద్య, కోచింగ్ పేరుతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్య ప్రతి ఒక్కరి హక్కని, అది అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ అక్రమాలపై జరిగిన ఆందోళనల్లో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని దిప్కే గుర్తుచేశారు. దేశంలో నిరుద్యోగం కూడా అత్యంత కీలక సమస్యగా మారిందన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. అధికారాన్ని ప్రశ్నించే స్వతంత్ర పాత్రను మీడియా పోషించాలని కోరారు.సీజేపీ ఎన్నికల్లో పోటీ చేయదని, ప్రజల హక్కుల పరిరక్షణ, పాలనలో సంస్కరణల కోసం ఒత్తిడి తెచ్చే శక్తిగా పనిచేస్తుందని దిప్కే స్పష్టం చేశారు.

# మైనారిటీ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

**సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ**

**మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణను పరిశీలించిన మంత్రి**



**అమరావతి, ఆగస్టు06( రిపబ్లిక్ న్యూస్) :**

మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పన,ఉన్నత విద్య కు తోడ్పాటు అందిస్తూ ప్రోత్సాహం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్,కంప్యూటర్ అవగాహన శిక్షణ కార్యక్రమంలో మూడవ రోజు కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో చైర్మన్ ఫారూఖ్ షుబ్లీ పర్యవేక్షణలో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది 60 మందికి అమరావతి లోని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం) ప్రధాన కార్యాలయంలో శిక్షణ జరుగుతోంది.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ శిక్షణ పొందుతున్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఉర్దూ అకాడమీ 1975లో విద్యా శాఖకు అనుబంధంగా ఏర్పాటైందన్నారు.1993 లో మైనారిటీల సంక్షేమ శాఖ ఏర్పాటు అయ్యాక ఉర్దూ అకాడమీని, మైనారిటీ సంక్షేమశాఖ క్రిందికి చేర్చడం జరిగింది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను గతంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నపుడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉర్దూ అకాడమీ క్రింద కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ప్రస్తుతం అత్యంత సాంకేతిక పరిజ్ఞాన సామర్థ్యం కలిగిన కంప్యూటర్లను కొనుగోలు చేసి రాష్ట్రంలోని 36 కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. మైనారిటీల విద్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత తో కూడిన కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. మైనారిటీ యువతను సాంకేతికంగా బలోపేతం చేయడానికి ఉర్దూ అకాడమీ చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలు అభినందనీయమని చైర్మన్ ఫారూఖ్ షుబ్లీని మంత్రి ఫరూక్ అభినందించారు. అధ్యాపకులు ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించి, వారిని ఆధునిక సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నిజాముద్దీన్,టర్నిన్ లెర్నింగ్ సొల్యూషన్స్ సీఈఓ శ్రీకాంత్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ కు చెందిన ప్రముఖులు,ట్రైనర్ యశ్వంత్ పాల్గొన్నారు. ప్రత్యేక అతిథి గా అధ్యాపకుడు మణి దీప్ హాజరై ఉర్దూ అకాడమీ సిబ్బందికి వివిధ అంశాలపై శిక్షణలో ఏఐ, కంప్యూటర్ అవగాహను విశదీకరించారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సు పాత్ర, విద్యా రంగంలో ఏఐ వినియోగం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. నాలెడ్జ్ టెక్నాలజీస్ ఎండి ఆనందరావు, నైపుణ్యాభివృద్ధి, విద్య, కెరీర్ పై శిక్షణ ఇచ్చారు.

## వైసీపీ అరాచకాలకు చెక్ పెట్టడానికి రెండు నిమిషాలు చాలు

**మొదటిపేజీ తరువాయి**

మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కోర్టుల చీవాట్లు పెట్టినా

వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న దేవరపల్లిలో పర్యటన సందర్భంగా రైతన్నల పొలాలను గొడ్డలి పార్టీ శ్రేణులు నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్టగొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడం ఆక్షేపణీయమని అన్నారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని ఆగ్రహించారు. అనేకమంది రైతులు తనకు మెసేజ్‌లు పంపారని తెలిపారు. తమ పంట దెబ్బతిందని అన్నదాతలు తనకు వివరించారని అన్నారు. చివరకు జగన్ పరామర్శలు అంటే జనం భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలకు తాగునీటి కోసం నీళు ఇస్తామని వెల్లడించారు. ఎల్‌నినో గురించి మంత్రులు ప్రజలకు తెలపాలని సూచించారు. ఇంత వర్షాభావం ఉన్న కూడా మంచినీటికి కూడా మనం నీళ్లు ఇస్తున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా తొలిసారి థింసా గిరిజన నృత్యానికి గిన్నిస్ రికార్డు వచ్చిందని ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ప్రజల్లో ఓ సెంటిమెంట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అక్కడ ల్యాండింగ్ కూడా సముద్రం మీద నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత భారత్ ఈ రెండు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రుల ప్రసంగాల్లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. క్వాంటం వ్యాలీ జనవరిలో ప్రారంభమవు తుందని ప్రకటించారు. 'దిశా' అనేది అసలు చట్టం రూపం నోచుకోలేదని సీఎం తెలిపారు. అయినా 'దిశా' పోలీస్ స్టేషన్లు, వాహనాలని చెప్పి హడావుడి చేశారని దుయ్యబట్టారు. 'దిశా' చట్టం అని పంపితే కేంద్రప్రభుత్వం తిరస్కరించి వెనక్కు పంపిందని ప్రస్తావించారు. రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లుగా మందు తాగించి ప్రజలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌ను జెన్ జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్దిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా రూ.1100కోట్లు విద్యుత్ రాయితీలు ఇచ్చామని ప్రస్తావించారు. ఆక్వా ఫీడ్ ఎక్స్‌పోర్ట్ 50శాతం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్‌లో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 ఏళ్లు పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ నెల 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో సీఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# నేడు నేతన్న సేవలో

**అమరావతి,ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-**

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో 'నేతన్న సేవలో' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది.

ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది.

చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు జాండ్రపేటలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నేతన్నలతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 4:10 గంటలకు కొత్తపేటలో టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశంలో పాల్గొని, తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

# దిశ బిల్లు ఉపసంహారణ

**మొదటిపేజీ తరువాయి**

దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి.. మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినేట్ అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పాదచారుల భద్రత పాలసీ-2026, రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు,

అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపునకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్‌అండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఎ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు జఆఃా హక్కులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం-2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి-ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ-డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ-2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణే కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మొతదకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# రీ సర్వేపై తహసీల్దార్ రామేశ్వర రెడ్డి ఆకస్మిక తనిఖీ

**నల్లచెలిమలలో పొలాల పరిశీలన  పి.కోటకొండలో గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన**






**దేవనకొండ, ఆగస్టు 6( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-** దేవనకొండ మండల తహసీల్దార్ రామేశ్వర రెడ్డి నల్లచెలిమల గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రీ సర్వే జరుగుతున్న వ్యవసాయ పొలాలను స్వయంగా సందర్శించి, సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి రీ సర్వే నిర్వహణ, భూ హద్దుల నిర్ధారణ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం తహసీల్దార్ రామేశ్వర రెడ్డి పి.కోటకొండ గ్రామంలో త్వరలో ప్రారంభం కానున్న రీ సర్వే కార్యక్రమానికి సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, భూ రికార్డుల ఖచ్చితత్వం, భవిష్యత్‌లో వివాదాల నివారణ వంటి అంశాలపై గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రీ సర్వే నిర్వహించే అధికారులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజలు తమ భూ పత్రాలు సిద్ధంగా ఉంచుకుని, అధికారులు కోరిన వివరాలను సకాలంలో అందించాలని సూచించారు. ఈ గ్రామసభలో తహసీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రీ సర్వే విజయవంతంగా పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనొద్దు : కమిషనర్ హెచ్చరిక

**19న నగరానికి రేరా బృందం రాక**

**రియల్టర్లపై ఫిర్యాదులకు బాధితులకు అవకాశం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6)** నగర ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే ముందు నగరపాలక సంస్థ, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రేరా) అనుమతులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. తక్కువ ధరల పేరుతో అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని హెచ్చరించారు. 28వ వార్డులోని 44వ జాతీయ రహదారి సమీపంలోని లక్ష్మి నివాసం, కల్పవృక్షం వెంచర్లను కమిషనర్ పరిశీలించారు. డిస్పోజల్ డ్రెయిన్ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి రుసుములు, ఇతర పన్నుల భారం కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ నెల 19న రేరా బృందం నగరానికి రానున్న నేపథ్యంలో, రేరా అనుమతి పొందినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న రియల్టర్లపై ప్లాట్ల బాధితులు ఫిర్యాదులు చేసేందుకు ఇది మంచి అవకాశమని కమిషనర్ పేర్కొన్నారు. అనంతరం గాంధీనగర్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, వక్కెర వాగులో చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలను కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎంజల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

# యువత సమస్యలపై వైఎస్సార్‌సీపీ పోరుబాట..

**కర్నూలులో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం-ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన**

**డీఎస్సీ-2025 అక్రమాలపై సీబీఐ విచారణ, నిరుద్యోగ భృతి అమలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6)** డీఎస్సీ-2025 నియామకాల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలోని కిసాన్ ఘాట్ సమీపంలోని ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, నిరుద్యోగ యువత, యువజన సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దీక్షా శిబిరం మార్మోగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. డీఎస్సీ-2025 నియామకాల్లో జరిగిన అక్రమాలతో పాటు స్పోర్ట్స్ కోటాలో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవినీతిపై కూడా సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయడంతో పాటు నిరుద్యోగ భృతి అమలు చేసి, విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల్లోకి సంక్షేమ పథకాలతో డోర్ టు డోర్ ప్రచారం

**ఎమ్మెల్యే ఆదేశాలతో 136వ బూత్‌లో విస్తృత ప్రచారం**

**-యూనిట్ ఇంచార్జి కదిరికోట షాలేం రాజు**



**ఎమ్మిగనూరు, ఆగస్టు 6 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్సీ కాలనీలో 8వ వార్డు యూనిట్ ఇన్‌చార్జ్ కదిరికోట షాలేము రాజు ఆధ్వర్యంలో 136వ బూత్‌లో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ దాదాసాహెబ్, కో-కన్వీనర్ మహేష్, బూత్ కన్వీనర్ హనుమంతు, టీడీపీ నాయకులు చిన్న, ఓబులేసుతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి

**తెలుగుదేశం పార్టీ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున**



**దేవనకొండ ఆగస్టు 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-** దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వంచేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివ ప్రసాద్ గార్ల ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున గ్రామంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలని , పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు అనంతరం వారు ప్రభుత్వ సేవలు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరేలా చేపడుతున్న చర్యలను తెలియజేస్తూ ప్రజల అభిప్రాయాలు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో ఆప్యాయంగా మమేకమై వారి సూచనలు స్వీకరించారు. ప్రజల సహకారంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కప్పట్రాళ్ల మల్లికార్జున అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సందుపాలెం లాలప్ప, పెద్ద కౌలుట్ల, ఎర్రకోలుట్ల, పాపన్న, రవికుమార్ , వీరేష్ , తిప్పన్న, గోపాల్, శివ, రంగన్న, మల్లారెడ్డి, అలీ భాష, ఉసేని, బాలు.కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# సి.బెలగల్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**మహిళలపై జరిగే నేరాలపై తక్షణ స్పందనకు ఆదేశం**

**బాల్యవివాహాల నిర్మూలన, సైబర్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచన**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6)** కర్నూలు జిల్లా సి.బెలగల్ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, నమోదైన కేసులు, పెండింగ్ కేసుల పురోగతి, నిందితుల అరెస్టులు, దర్యాప్తు స్థితిగతులను సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించిన ఎస్పీ, ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేదించి రికవరీలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర సేవలు అందించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.
మహిళలపై జరిగే నేరాలపై వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే బాల్యవివాహాల నిర్మూలన కోసం గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అలాంటి ఘటనలను అడ్డుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడిన బాధితులకు సకాలంలో స్పందించి, నష్టపోయిన సొమ్ము తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తూ సైబర్ హెల్ప్‌లైన్ 1930 గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో కోడుమూరు సీఐ తబ్రేజ్, సి.బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు ఎమ్మెల్యే బూసినె విరూపాక్షి అరెస్టు అక్రమం

## దేవనకొండలో వైఎస్సార్‌సీపీ నేతల నిరసన

**“ప్రజల గొంతును అరెస్టులతో అణచలేరు“ ప్రభుత్వంపై మండిపడ్డ పార్టీ నాయకులు జడ్పిటిసి కిట్టు**



**దేవనకొండ ఆగస్టు 6(ప్రజా పబ్లిక్ న్యూస్):-** ఆలూరు ఎమ్మెల్యే బూసినె విరూపాక్షి గారి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం.మండల కన్వీనర్ రామకృష్ణ (కిట్టు )మాట్లాడుతూ చంద్రబాబు గుర్తుకుపెట్టుకోండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదు. బాధితులకు అండగా నిలుస్తాం. అన్యాయాన్ని నిలదీస్తాం. అరాచక పాలనపై పోరాడుతాం. మీరు అరెస్టులు చేయగలరేమో కానీ కార్యకర్తల గుండెల్లో ఉన్న ధైర్యాన్ని బద్దలుకొట్టలేరు. ప్రజల వేస్తున్న ప్రశ్నలనూ ఆపలేరు.మండల ప్రధాన కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇవాళ ఏం జరుగుతోంది? దాడి చేసినవారు అధికారపార్టీ వాళ్లయితే వారికి రక్షణ! దాడికి గురైనవారు వైయస్సార్‌సీపీ వాళ్లయితే వారిపైనే కేసులు ! బాధితులకు అండగా నిలబడితే ప్రజాప్రతినిధులపైనా కేసులు ! ప్రశ్నిస్తే అరెస్టులు ! నిలదీస్తే అర్ధరాత్రి తలుపులు బద్దలుకొట్టడం! ఇదేనా ప్రజాస్వామ్యం?ఇదేనా న్యాయం? ఇదేనా చట్టం? అని ప్రశ్నించడం జరిగింది.అలాగే జిల్లా బీసీ కార్యదర్శి అంజి మాట్లాడుతూ చంద్రబాబుడ నేను సూటిగా అడుగుతున్నాను. ఆలూరు బీసీ ఎమ్మెల్యే విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా? ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ఎమ్మెల్యే చిప్పగిరి మండలం నేమకల్లులో వైయస్సార్‌సీపీ నాయకుడి ఇంటిపై టీడీపీవాళ్లు దాడిచేస్తే, తన ప్రాణాలకు ప్రమాదం ఉందని, తన కుటుంబాన్ని కాపాడాలని ఆ నాయకుడు ఎమ్మెల్యే విరూపాక్షికి కాల్‌చేశాడు. ఒక కార్యకర్త ప్రాణభయంతో సహాయం కోరితే స్పందించడం ఎమ్మెల్యే చేసిన నేరమా? బాధిత కుటుంబానికి అండగా నిలబడటం తప్పా? చివరకు పరామర్శించేందుకు వెళ్లిన విరూపాక్షిపైనే టీడీపీ శ్రేణులు రాళ్లతో దాడి చేశాయి. ఈ ప్రభుత్వంలో దాడి చేసినవారికి రక్షణ లభిస్తోంది. దాడికి గురైన ఎమ్మెల్యేనే నిందితుడిగా మార్చి ఆయనపైన, కార్యకర్తలపైన హత్యాయత్నం కేసులు బనాయిస్తున్నారు.వైస్సార్సీపీ సీనియర నాయకుడు అల్లరిదినే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒక ఎస్సీ కులం లో పుట్టినా వారిని రాజకీయం గా వాడుకొని లేని పోనీ కట్టు కథలు అల్లి ఒక ఎస్సీ మహిళ పరువు తీస్తున్నారు నిజం ప్రజలు గమనిస్తున్నారు మాఎమ్మెల్యే సౌమ్యుడు ఈరోజు మా గ్రామం లో అయితే నేమి నియోజకవర్గం లో అయితే నేమి అందరూ కుటుంబ సభ్యుల ఉంటాం ఇది రెండు కులాల మధ్య చిచ్చుగా మార్చవద్దు అని పెర్కోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా ముస్లిం మైనారిటీ మెంబెర్ పటేల్, జిల్లా బీసీ కార్యదర్శి అంజి, అల్లార్దిన్నే ప్రభాకర్ రెడ్డి, మండల కార్యదర్శి కూకటికొండ బద్రి,మండల డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వెలకూరు దస్తగిరి, మండల వైస్సార్టుక్ అధ్యక్షులు వీరేష్,మండల యూత్ అధ్యక్షులుబోయ రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి

## : ఎండి సునీల్ కుమార్ రెడ్డి

**జగన్నాథ గట్టు టిడ్కో గృహాల పనుల పరిశీలన**

**మౌలిక సదుపాయాలు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేయాలని ఆదేశం**



**కర్నూలు ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6)** నగర శివార్లలోని జగన్నాథ గట్టుపై నిర్మిస్తున్న టిడ్కో గృహాల్లో మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేసి, లబ్ధిదారులకు ఇళ్లను త్వరితగతిన అందజేసేలా చర్యలు చేపట్టాలని టిడ్కో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. టిడ్కో గృహాలను సందర్శించిన ఆయన ప్రవేశ మార్గం, కూడలి అభివృద్ధి పనులను పరిశీలించి వాటి పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం గృహాల నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ సంస్థ ప్రతినిధులు, కార్యనిర్వహణ ఇంజనీర్, ఉప కార్యనిర్వహణ ఇంజనీర్‌లతో సమావేశమైన ఎండి, అవసరమైన అదనపు సిబ్బందిని నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఇళ్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం నగరస్థాయి సాంకేతిక సమన్వయకర్తలతో సమావేశమై గృహరుణాల మంజూరు, నిరర్థక రుణ ఖాతాలు, రుణ వసూళ్లు, డిమాండ్ సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. లక్ష్యాల సాధనకు నిరంతర పర్యవేక్షణ, సకాలంలో చర్యలు, సమర్థవంతమైన సమన్వయం అవసరమని సూచించారు.



# నేడే ప్రజా రిపబ్లిక్ న్యూస్ రిపోర్టర్ ఏం బుచ్చయ్య జన్మదినం



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** ప్రజా సమస్యలపై తనదైన శైలిలో వార్త ప్రచురణ రూపంలో ప్రజా ప్రతినిధులకు ప్రజలకు సమస్యలపై నిత్యం స్పందిస్తూ ప్రజా రిపబ్లిక్ పత్రిక ప్రతి ఒకరి నోటా వినపడేలా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ మీ ముందు నడుస్తున్న ప్రజా రిపబ్లిక్ న్యూస్ రిపోర్టర్ ఎం బుచ్చయ్య పుట్టినరోజు సందర్భంగా మరి ఎన్నో జన్మదినాలు జరుపుకొని కుటుంబంతో కలిసి మెలిసి ఉంటూ ఆయన సుఖ సంతోషాలతో దేవుని ఆశీస్సులు అతనిపై ఉంచి ఇంకా ఎన్నో గొప్ప గొప్ప విజయాల వైపు సాగాలని ఆ దైవ సాక్షిగా కోరుకుంటున్నాను

రిపబ్లిక్



# నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందే

**జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్**
**'రిలే నిరాహార దీక్ష'లు ప్రారంభం**
**గుంతకల్లు, కదిరిలో అర్హత ఉన్నా దక్కని పోస్టులు**
**నిరుద్యోగ భృతి హామీ అమలు చేయాలి**
**తక్షణం ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి**
**లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమిస్తాం**
**అనంత స్పష్టీకరణ**



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 06,(రిపబ్లిక్ న్యూస్):** డీఎస్సీ2025 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందేనని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అనంతపురంలోని మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయి.

**ఒక్కో నిరుద్యోగికి రూ.75 వేలు బకాయి పడ్డారు**

తొలి రోజు దీక్షలో వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం, ట్రేడ్ యూనియన్ నేతలు, 1వ డివిజన్ నుంచి 13వ డివిజన్లకు చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు కూర్చుకున్నారు. దీక్షా శిబిరాన్ని అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై మండిపడ్డారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు ఇస్తాం, లేకపోతే ప్రతి నెలా నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు రెండేళ్లు గడిచినా హామీని అమలు చేయలేదన్నారు. 25 నెలలకు గాను ఒక్కో నిరుద్యోగికి రూ.75 వేలు బకాయి పడ్డారని తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద రూ.9500 కోట్ల బకాయిలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెలగాటం ఆడారని మండిపడ్డారు. స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని, బేరం పెట్టి పోస్టులను అమ్ముకున్నారని ఆరోపించారు. ఇందుకోసం ఏకంగా జీవోలను కూడా మార్చారని విమర్శించారు.

**కదిరిలో దివ్యాంగ అభ్యర్థికి అర్హత ఉన్నా పోస్టు రాలేదు**

ఇదే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, కదిరిలో అర్హత ఉన్నా అభ్యర్థులకు టీచర్ పోస్టులు రాలేదని తెలిపారు. గుంతకల్లులో ఓ టీడీపీ నాయకుడి కుమార్తె పద్మావతి తనకు అన్యాయం జరిగిందని టీడీపీ జెండాలు పెట్టుకుని కుటుంబ సభ్యులతో మునిసిపల్ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేస్తున్నారని తెలియజేశారు. కదిరిలో దివ్యాంగ అభ్యర్థికి అర్హత ఉన్నా పోస్టు రాలేదన్నారు. సదరు అభ్యర్థి తన వైకల్యానికి సంబంధించి మెడికల్ రీఎగ్జామ్ చేసుకుని వెళ్లినా పోస్టు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం మరొకటి కావాలా? అని ప్రశ్నించారు. నారా లోకేష్ రాజీనామా చేసే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

**విజయవాడ ఘటనపై అనంత మండిపాటు**

విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుపై టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమ, అతడి అనుచరులు దాడి చేసిన ఘటనను వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



**నిరసనలు తెలియజేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది**

ఈ క్రమంలోనే విజయవాడలో దీక్షలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ శ్రేణులపై దాడి ఘటనపై ఆయన స్పందించారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలియజేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని అన్నారు. నియంతల్లా వ్యవహరించిన వాళ్లు ఎంతో మంది కాలగర్భంలో కలిసిపోయారని, చంద్రబాబుకూ అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా యువత ఉద్యమిస్తే ప్రధాని మోదీ దిగొచ్చి కేంద్ర విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారని, మోదీ అండ ఉందని విర్రవీగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేసే హక్కులను కాలరాయొద్దని హితవు పలికారు.

# గుత్తి కోటలో కళరిపాయతు శిక్షకుడు అవినాష్

**చారిత్రక కట్టడాల సందర్శన.. కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘన స్వాగతం**

**గుత్తి, ఆగస్టు 6:( రిపబ్లిక్ న్యూస్)**

భారతదేశ ప్రాచీన యుద్ధకళ కళరిపాయతు శిక్షకుడు, అఖాడా కళరిపాయతు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అవినాష్ గురువారం గుత్తి కోటను సందర్శించారు. ఈ సందర్భంగా గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదరి విజయభాస్కర్, భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ) ఎంటీఎస్ షారుణ్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. గుత్తి కోట చరిత్ర పుస్తకాన్ని అందజేసి సత్కరించారు.అనంతరం అవినాష్ కోటలోని మురారిరావు మహల్, ఫిరంగులు, కోట ప్రాకారాలు, రహస్య మార్గాలు, దేవాలయాలు తదితర చారిత్రక కట్టడాలను పరిశీలించారు. వాటి చారిత్రక విశిష్టతను కోట సంరక్షణ సమితి ప్రతినిధులు ఆయనకు వివరించారు.

**ఘన చరిత్రకు ప్రతీక**

ఈ సందర్భంగా చౌదరి విజయభాస్కర్ మాట్లాడుతూ గుత్తి కోట భారతదేశంలోని అత్యంత ప్రాచీన, వైభవోపేతమైన కొండకోటల్లో ఒకటన్నారు. సుమారు 3 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ కోట అనేక రాజవంశాల పాలనకు సాక్ష్యంగా నిలిచిందన్నారు. ముఖ్యంగా మురారిరావు ఘోర్పడే పాలనలో గుత్తి కోట అపూర్వమైన వైభవాన్ని సంతరించుకుందన్నారు. నేటికీ దేశ, విదేశాల నుంచి పర్యాటకులు, చరిత్ర పరిశోధకులు కోటను సందర్శిస్తున్నారని తెలిపారు.



**ఆత్మరక్షణకు కళరిపయట్టు**

అవినాష్ మాట్లాడుతూ కళరిపయట్టు కేవలం యుద్ధ విద్య మాత్రమే కాదని, శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించే సమగ్ర విద్యా విధానమన్నారు. దాదాపు 3 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ప్రాచీన యుద్ధకళను భావితరాలకు అందించడం ప్రతి భారతీయుడి బాధ్యతగా పేర్కొన్నారు.చిన్నారుల నుంచి యువత, మహిళలు, ఉద్యోగులు, వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ కళరిపయట్టు నేర్చుకోవచ్చన్నారు. ఇది శరీరాన్ని దృఢంగా, మనసును ప్రశాంతంగా ఉంచడంతో పాటు ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళల భద్రత దృష్ట్యా ప్రతి మహిళ ఆత్మరక్షణ విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు.

**కోటలో శిక్షణ శిబిరాలకు సహకారం**

గుత్తి కోట చారిత్రక వైభవాన్ని అవినాష్ కొనియాడారు. కోట సంరక్షణ సమితి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. చారిత్రక వారసత్వ సంపదను భావితరాలకు పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. భవిష్యత్తులో గుత్తి కోటలో కళరిపయట్టు శిక్షణ శిబిరాలు, ఆత్మరక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరిస్తామని తెలిపారు.గుత్తి కోటను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కోట సంరక్షణ సమితి నిరంతరం కృషి చేస్తోందని చౌదరి విజయభాస్కర్ తెలిపారు.

# ఇంటింటికి తెలుగుదేశం



**ఆళ్లగడ్డ ఆగస్టు 6 రిపబ్లిక్ న్యూస్**

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు శ్రీమతి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో సిర్వెల్ల మండలంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిశీలకులు దేవళ్ళ మురళి , సిర్వెల్ల మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, కాటమ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిశీలకులు దేవళ్ళ మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసి రెండు సంవత్సరాల పూర్తయినందున సందర్భంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు ఏ సంక్షేమ పథకాలు అమలు చేశారో వాటికి సంబంధించి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వం అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ఎన్డీఏ కూటమికి దక్కుతుందన్నారు. మరియు ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వారా ఆర్థిక చేయూత అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు.. గత వైయస్సార్ ప్రభుత్వంలో కేవలం ఒక ఇంట్లో ఒక విద్యార్థికి మాత్రమే ఈ పథకం వర్తించేదని గుర్తు చేశారు.. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే వాళ్ళందరికీ ఈ పథకం వర్తించేలా ఆర్థిక చేయూత కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గుర్రప్ప. తెలుగుదేశం పార్టీ నాయకులు సురా రామ,రఫీ, లింగమయ్య, రసూల్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖో–ఖో కోర్టు ప్రారంభం

**ఆళ్లగడ్డ ఆగస్టు 6 రిపబ్లిక్ న్యూస్**



ఆళ్లగడ్డలోని వై,పి,పీ,ఎం గవర్నమెంట్ హై స్కూల్ క్రీడా మైదానంలో నూతనంగా ఖో – ఖో కోర్టును క్రీడాకారులు మరియు వ్యాయామ ఉపాధ్యాయునిరాలు రాణిమ్మ సమక్షంలో ప్రధానోపాధ్యాయులు వీరరాఘవయ్య కోర్టుకు పూజ చేసి ఖో –ఖో ఆటను ప్రారంభించారు. ఈ సందర్బంగా వీర రాఘవయ్య మాట్లాడుతూ. గతంలో 1993 సంవత్సరం నుండి 2003 సంవత్సరం వరకు కర్నూలు జిల్లా జట్టుకు 5 మంది క్రీడాకారులు కేవలం ఆళ్లగడ్డ నుండి ఖో – ఖో జిల్లా జట్టుకు ఆడేవారని. గతంలో నా మిత్రులైనటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు పి ప్రభాకర్, విజయ భాస్కర్, ఆళ్లగడ్డ ను కర్నూలు జిల్లాలోనే క్రీడలలో ఖో –ఖో ఫుట్బాల్, వాలీబాల్ అథ్లెటిక్స్ లలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పథకాలను, పి,ప్రభాకరు , విజయ భాస్కర్ వారి ఆధ్వర్యంలో సాధించడం జరిగిందని. గత 2 సంవత్సరాల నుండి వివిధ క్రీడాంశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు , క్రీడల్లో జిల్లా, రాష్ట్ర పోటీలలో పాల్గొని పథకాలను సాధించారని. జిల్లాలో ఖో –ఖో కు తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకురావాలనే సంకల్పంతో స్వతహాగా ఖో ఖో క్రీడాకారిని అయిన వ్యాయామ ఉపాధ్యాయురాలు రాణమ్మ మెరుగైన శిక్షణ ఇచ్చి మంచి ఫలితాలు తీసుకురావాలని ఆశయంతో ముందుకు వెళ్తున్నారు అని ప్రధానోపాధ్యాయుడు వీర రాఘవయ్య తెలిపారు.

# వైసీపీ రిలే నిరాహార దీక్షలకు సీపీఐ మద్దతు

**సంఘీభావం ప్రకటించిన సీపీఐ జగదీష్, ఇతర నేతలు**



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 06,(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సీపీఐ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ తెలిపారు. గురువారం అనంతపురం మునిసిపల్ కార్యాలయం ఎదుట వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలకు ఆయన సంఘీభావం ప్రకటించారు. జగదీష్‌తో పాటు సీపీఐ, ఏఐవైఎఫ్ నేతలు లింగమయ్య, రమణ, శ్రీరాములు తదితరులు దీక్షా శిబిరంలో కూర్చుని మద్దతు ప్రకటించారు.

**ఎమ్మెల్యేల దందాలు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి:** ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ అక్రమాల్లో అక్రమాలు జరిగాయని, పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం చంద్రబాబు విఫలం అయ్యారన్నారు. రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల దందాలు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. విజయవాడలో శాంతియుతంగా రిలే దీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుపై దాడులకు పాల్పడడం మంచిది కాదన్నారు.

**ఒక మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి:**అనంతపురం జిల్లాలోని యాడికిలోనూ వైఎస్ఆర్‌సీపీ నాయకులపై దాడులు జరిగాయన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు వీటికి సమాధానం ఇవ్వాలన్నారు. తాడిపత్రిలో మీరే రాజులు..మరొకరు రాకూడదని శాసిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఒక మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి రావడం దారుణమన్నారు. విజయవాడ, యాడికి ఘటనలకు పోలీసులు బాధ్యత వహించాలని తెలిపారు. ఇలాంటి ఘటనలను ప్రోత్సహిస్తే చంద్రబాబుకు నూకలు చెల్లుతాయని హెచ్చరించారు. రిలేదీక్షలకు సీపీఐ మద్దతు ప్రకటించడంపై వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. భవిష్యత్‌లో కూడా చంద్రబాబు అప్రజాస్వామిక చర్యలు, ప్రజావ్యతిరేక విధానాలపై కలిసికట్టుగా పోరాడుతామని చెప్పారు.

# కూటమి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

**గుత్తి, ఆగస్టు 6:( రిపబ్లిక్ న్యూస్)**



గుత్తి పట్టణంలోని 2, 3వ వార్డుల్లో టీడీపీ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆయా వార్డుల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులకు అందించే సామాజిక భద్రత పింఛన్లను ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు. ప్రతి నెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు చెప్పారు.విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా అర్హత ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని వివరించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా విద్యకు ప్రోత్సాహం అందించేలా పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎంకే చౌదరి, గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు యర్రగుడి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకుడు, న్యాయవాది సోము, యూనిట్ ఇన్‌చార్జి ధన్‌పాల్, మంగళ నాగరాజు, కృష్ణమూర్తి, అరవింద్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల సమస్యల పరిష్కారానికి చర్యలు.

**టిడ్కో ఎం డితో చర్చించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ ఆగస్టు 6రిపబ్లిక్ న్యూస్**



ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ నిన్న ఆళ్లగడ్డ టిడ్కో గృహాలను స్వయంగా సందర్శించి అక్కడ నివసిస్తున్న ప్రజలను కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.టిడ్కో గృహాల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరత, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, రహదారులు తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో ఈరోజు టిడ్కో ఎండీ ని కలిసి ఆళ్లగడ్డ టిడ్కో గృహాల్లో ఉన్న సమస్యలను సమగ్రంగా వివరించి, ప్రజలు ఇబ్బందులు పడకుండా వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన టిడ్కో ఎండీ ఆళ్లగడ్డ టిడ్కో గృహాల్లో ఉన్న సమస్యలను అత్యవసరంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు.

# వై సి పి రిలే నిరాహారదీక్షలు ప్రారంభం





**ఆళ్లగడ్డ ఆగస్టు 6రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ తాలూకా ఉయ్యాలవాడ మండలం లోమొదటి రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు శ్రీ. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసన సభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గడిచిన రెండేళ్ల ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి బకాయిలు విడుదల చేయాలని మరియు డీఎస్సీలో జరిగిన అవకతవకలపై సిబిఐ ఎంక్వైరీ జరిపి దీనికి సంబందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని" స్థానిక మండల కేంద్రం ఉయ్యాలవాడలో డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు.సాయంత్రం 5గంటలకు దీక్షలో కూర్చున్న వై సి పి నాయకులకు, కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేయించిన మాజీ శాసన సభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల. బ్రిజేంద్ర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డి ఎస్సి అభ్యర్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని అభ్యర్థులు ఉపాధ్యాయ ఉద్యోగం సాదించాలి అనే ఏకైక లక్షంతో రాత్రింబవళ్ళు కష్టపడి పరీక్షలు రాసిన అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని. కష్టపడి అర్హత సాధించిన వారికీ దక్కాల్సిన ఉద్యోగాలను అర్హత లేని వారికీ కట్టబెట్టడంతో అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు గురువుతున్నారని. అభ్యర్థులు అక్రమాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం దారుణం అని అందుకే డి ఎస్సీ అక్రమాలపై జదీ× విచారణ చేపట్టాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది అన్నారు.

# సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.





**ఆళ్లగడ్డ ఆగష్టు 6 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ తాలూకా లోని సి ఎం సహాయ నిదికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు సీఎం సహాయక నిధి కిందవచ్చిన 46చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సి ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆళ్లగడ్డ లో దరఖాస్తు చేసుకున్న 46 మంది బాధితులకు 45,74,226, రూపాయలు సీఎం నారా చంద్రబాబునాయుడు మంజూరు చేశారని వాటిని బాధిత కుటుంబాలకు పంపిణీ చేశామని ఇంకా మంజూరు కానీ దరకాస్తులను త్వరలోనే సి ఎం గారిని కలిసి మాట్లాడి మంజూరు చేయిస్తామని తెలిపారు. సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు సి ఎం నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దాడితోనే టెక్నీషియన్ మృతి

**డెత్ మిస్టరీ ఛేదించిన త్రీటౌన్ పోలీసులు -ముగ్గురు నిందితులు అరెస్ట్..**

**పరారీలో మరో నిందితుడు -వివరాలు వెల్లడించిన అర్బన్ డీఎస్పీ చంద్రశేఖర్**



**అనంతపురం క్రైమ్, ఆగస్టు 06,(రిపబ్లిక్ న్యూస్):**

టెక్నీషియన్ పై దాడి జరగడంతోనే మృతి చెందినట్లు అర్బన్ డిఎస్పి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని హిత ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న దబ్బర అశోక్ మృతి కేసులో త్రీటౌన్ పోలీసులు డెత్ మిస్టరీని ఛేదించారు. తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సాంకేతిక ఆధారాలతో లభించిన సమాచారంతో ఘటన జరగడానికి సంబంధించిన విషయాలను అనంతపురం అర్బన్ డీఎస్పీ చంద్రశేఖర్ మీడియాకు వెల్లడించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ హిత ఆస్పత్రి యజమాని లక్ష్మీనాయుడు భార్యకు అశోక్ వాట్సాప్ ద్వారా అసభ్యకరమైన పోస్టులు పంపిన విషయమై లక్ష్మీనాయుడు, షేక్ కరీముల్లా, దాసరి కార్తీక్, క్రాంతికుమార్ కలిసి అశోక్‌ను నిలదీశారు. అనంతరం మద్యం మత్తులో అతనిపై తీవ్రంగా దాడి చేసినట్లు విచారణలో తేలిందన్నారు.దాడి నుంచి తప్పించు కునేందుకు తీవ్ర భయాందోళనకు గురైన అశోక్ ఆస్పత్రి మూడో అంతస్తు నుంచి దూకగా, తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయిందన్నారు. నిందితులు కూడా విచారణలో ఈ విషయాలను అంగీకరించినట్లు తెలిపారు.

**ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలింపు**

ఈ కేసులో హిత ఆస్పత్రి యజమాని లక్ష్మీనాయుడు (39), షేక్ కరీముల్లా (32), క్రాంతికుమార్‌లను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మరో నిందితుడు దాసరి కార్తీక్ పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోందన్నారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.నిందితులు దాడికి ఉపయోగించిన ఇనుప రాడ్లు, రిఫర్ కట్టలు, వాటర్ పైపులు, మృతుడి మొబైల్ ఫోన్‌తో పాటు నిందితుల సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. పోస్టుమార్టం నివేదిక అందిన అనంతరం కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

## రాయలసీమకు శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా జలాల విడుదలపై

# సానుకూల నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

### రాయలసీమ సాగునీటి సాధన సమితి

**నంద్యాల ఆగస్టు 6( రిపబ్లిక్ న్యూస్) :**

పట్టణం లోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..

గత వారం రోజులుగా రాయలసీమలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి, సాగునీటి సంక్షోభంపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమితి విస్తృత ఉద్యమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు నంద్యాల, కర్నూలు జిల్లాల్లో రైతులు, ప్రజా సంఘాలతో కలిసి జలవనరుల శాఖ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. తీవ్ర కరువు పరిస్థితుల్లో రాయలసీమ ప్రజలు తాగునీటి కోసం, రైతులు ఆరుతడి పంటలను కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఈ అత్యవసర సమస్యలపై రాజకీయ పార్టీలు ఆశించిన స్థాయిలో స్పందించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ చట్టబద్ధమైన జలహక్కులు రాజకీయాలకు అతీతమైన ప్రజా హక్కులని, వాటి సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.రాయలసీమ సాగునీటి సాధన సమితి చేపట్టిన ప్రజా ఉద్యమానికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా



రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదల ప్రారంభించడం హర్షణీయమైన పరిణామమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాయలసీమ ప్రజానీకం, రైతాంగం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ, రాయలసీమకు చట్టబద్ధంగా కేటాయించిన జలహక్కులకు ఎలాంటి భంగం కలగకుండా నీటి విడుదలను నిరంతరం కొనసాగించాలని కోరారు. అలాగే పోతిరెడ్డిపాడు వ్యవస్థ, హంద్రీనీవా ప్రాజెక్టులో సంపూర్తిగా ఉన్న నిర్మాణాలు, గుండ్రేవుల రిజర్వాయర్ వంటి కీలక మౌలిక సదుపాయాలను అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగస్వాములైన వివిధ ప్రజాసంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, సాగునీటి సాధన సమితి సభ్యులు, ఉద్యమానికి అండగా నిలిచిన ప్రజలు, అలాగే రాయలసీమ జల సమస్యలను సమాజం ముందుకు తీసుకువచ్చిన మీడియా ప్రతినిధులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రాయలసీమ జలహక్కుల పరిరక్షణ కోసం సమితి ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, జానోజాగో మహబూబ్ భాష,బిజ్జల కృష్ణమోహన్ రెడ్డి, న్యాయవాది అసదుల్లా, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

# తెర్నేకల్‌కు స్వచ్ఛజల వరం..!

**కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం**

**దేవనకొండ, ఆగస్టు6( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**

దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామాజిక తాగునీటి శుద్ధి కేంద్రాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కన్స్యూమర్ ఫోరం జిల్లా జడ్జి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి కుటుంబం స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి శుద్ధమైన తాగునీరు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ శుద్ధి కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.



ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు.ఈఓఆర్డీ గోపాల్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఫిల్టర్ చేసిన నీటినే వినియోగించాలని సూచించారు.నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఈ శుద్ధి కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు.

గ్రామ అభివృద్ధికి సహకరించిన కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలు శుభ్రమైన నీటిని వినియోగించడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ శుద్ధి కేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రానుంది.దీంతో గ్రామంలో నీటి ద్వారా వచ్చే అనారోగ్య సమస్యలు తగ్గుముఖం పట్టే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తెర్నేకల్ గ్రామానికి ఈ తాగునీటి శుద్ధి కేంద్రం ప్రజారోగ్య పరిరక్షణలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభినందించారు.

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి.. సీబీఐతో విచారణ జరిపించాలి: నైరుతిరెడ్డి**

**గుంతకల్లు, ఆగస్టు 6: (రిపబ్లిక్ న్యూస్)**

డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతిరెడ్డి అన్నారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా గురువారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. 6 నుంచి 9వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఈ దీక్షలు నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. తొలిరోజు వైఎస్సార్‌సీపీ విద్యార్థి, వాలంటీర్ విభాగాలకు చెందిన నాయకులు దీక్షలో కూర్చున్నారు. దీక్షా శిబిరంలో కూర్చున్న వారికి నైరుతిరెడ్డి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు.

**'డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు'**

ఈ సందర్భంగా నైరుతిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. డీఎస్సీ అభ్యర్థులకు పారదర్శకంగా న్యాయం చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు.




డీఎస్సీ నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు. నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**'సొంత పార్టీ మహిళ దీక్షను భగ్నం చేశారు**

'గుంతకల్లు పట్టణంలో టీడీపీకి చెందిన ఉడుదల ప్రభావతి డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ దీక్ష చేపడితే పోలీసులు ఆమె దీక్షను బలవంతంగా భగ్నం చేశారని నైరుతిరెడ్డి ఆరోపించారు. సొంత పార్టీకి చెందిన మహిళే డీఎస్సీ వ్యవహారంపై దీక్ష చేపట్టడం చూస్తే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. డీఎస్సీ అంశంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.



**ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని నైరుతిరెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అందించాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.డీఎస్సీ అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ వారి పక్షాన అండగా నిలిచి పోరాటాన్ని కొనసాగిస్తుందని నైరుతిరెడ్డి స్పష్టం చేశారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే రిలే నిరాహార దీక్షలకు విద్యార్థులు, నిరుద్యోగ యువత మద్దతు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గుంతకల్లు, గుత్తి పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్ష శిబిరం లో ప్రభుత్వంపై ధ్వజమెత్తిన తల్లెం భరత్ రెడ్డి .

**రైల్వే కోడూరు ఆగస్టు 6 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు పట్టణంలోని టోల్గేట్ సర్కిల్ మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన డీఎస్సీ ప్రక్రియలో జరిగిన అవకతవకలపై వైఎస్సార్‌సీపీ రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే మరియు ప్రస్తుత వై సి పి ఇంచార్జి కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన ఐదు రోజుల రిలే నిరాహార దీక్ష శిబిరంలో గురువారం వై సి పి నాయకుడు రాయలసీమ భూత్ కమిటీ చైర్మన్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువత భవిష్యత్ తో చెలగాటమాడుతోందని,మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు.



కేంద్రంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దేశ యువతను మోసం చేస్తే రాష్ట్రంలో విద్యామంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని యువతను నట్టేట ముంచాడని వారి జీవితాలతో ఆడుకుంటున్నాడని భరత్ కుమార్ రెడ్డి టిడిపి ప్రభుత్వం పై నారా లోకేష్ పై విరుచుకుపడ్డారు, తెలుగుదేశం నాయకులు తీరు మార్చుకోకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఓబుళవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, జడ్పీటీసీ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్ష చేస్తున్న నాయకులకు సంఘీభావాన్ని తెలియజేశారు.

# నవధాన్యాలు సాగు పీఎండీఎస్ విధానంతో రైతులకు అధిక దిగిబడులు

**ప్రకృతి వ్యవసాయ దేవనకొండ మండల అధికారి మురళి**

**కరివేముల గ్రామ వ్యవసాయ అధికారి ఛాయదేవి**

**దేవనకొండ ఆగస్ట్ 6 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**



దేవనకొండ మండల పరిధిలోని కరివేముల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ దేవనకొండ మండల అధికారి మురళి ఆధ్వర్యంలో రైతు ఫక్రుద్దీన్ పొలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రకృతి వ్యవసాయం లోని పిఎండిఎస్ విధానంలో ఎకర పొలంలో 27 రకాల పంటలను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ దేవనకొండ మండల అధికారి మురళి కరివేముల గ్రామ అధికారి ఛాయదేవి మాట్లాడుతూ రైతులు పీఎండిఎస్ విధానంలో సాగు చేయుటవలన నేల గుల్లబారి వానపాములు వృద్ధి చెందుతాయి . పోషక విలువలతో కూడిన నవ ధ్యాన పంటలు పశువులకు పచ్చి మేతకు ఉపయోగపడతాయి అని తెలిపారు. ఏకకాలంలో బహుళ పంటలు వేయడం వలన అదనపు ఆదాయం ప్రధాన పంటల్లో కలుపు సమస్య నేల కోతకు గురి కాకుండా చేస్తుందని తెలిపారు. ప్రధాన పంటల దిగుబడులు పెరుగుతాయి నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరుగుతుంది మట్టిలో సూక్ష్మ జీవుల జీవో వైవిద్యం ప్రధాన పంటలకు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎమ్టి రంగస్వామి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నరేంద్ర రాజేశ్వరమ్మ ఎనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ ఆదినారాయణమ్మ పాల్గొన్నారు.ద

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమ ఫలాలు

**రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ**




**దేవనకొండ, ఆగస్టు 06, ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ అన్నారు.

దేవనకొండ మండలం మాదాపురం గ్రామంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను కలుసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.మహిళలు, రైతులు, యువత, వృద్ధులు, పేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని బొజ్జమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేమకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత

## పంచాయతీ సెక్రెటరీ బాలన్న, హెచ్ఎం ఏకాంబరం



**చిప్పగిరి, ఆగస్టు, 6, (రిపబ్లిక్ న్యూస్)** పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యతగా భావించాలని పంచాయతీ కార్యదర్శి బాలన్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఏకాంబరం తెలిపారు. గురువారం నేమకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ ముమ్మరంగా పారిశుద్ధ పనులను పంచాయతీ కార్మికుల చేత క్లీన్ చేయించి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల కాంపౌండ్ సమీపంలో దయచేసి దగ్గర్లో నివాసాలు ఉన్న మహిళలు మలవిసర్జనకు రావడం మంచిది కాదని దయచేసి మీ నివాసాలలోని టాయిలెట్లు ఉన్నా కూడా ఉపయోగించుకోకుండా రావడం మంచి పద్ధతి కాదన్నారు. మీరు చేసే పొరపాటు వల్ల ఇక్కడ మీకు సంబంధించిన విద్యార్థులే పాఠశాల ఆవరణలో భోజనాలు చేస్తుంటారు. కావున మీరు చేసే పొరపాటు వల్ల దోమలు, దుర్యోగ్యమైన వాసన వస్తున్నాయని, విద్యార్థులకు ఆరోగ్యాలు కూడా దెబ్బతిన అవకాశం ఉందని ఇది పాఠశాల సమీపంలో ఉన్న మహిళలు గమనించుకోవాలని కోరారు.

# తల్లిపాలు ఎంతో శ్రేష్టం పిల్లలకు బలం



**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు0 6 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంఉప్పలపాడు గ్రామము అంగన్వాడి సెంటర్ 1.2.3 సెంటర్ల నందు తల్లిపాల వారోత్సవాలు జరపడం జరిగింది గర్భిణీ స్త్రీలు బాలింతలు 6 నెలల నుండి 1సంవత్సరం పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది అంగన్వాడీ టీచర్ జి శివకుమారి ఏ కృష్ణవేణి బి మహేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరపడం అయినది

# కన్నుల పండుగల సుబ్రహ్మణ్యస్వామికి కళ్యాణోత్సవం



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 06 రిపబ్లిక్ న్యూస్**
ఆడికృతిక పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక మృత్యుంజయ స్వామి దేవస్థానంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో, కన్నులపండువగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయంలో వేకువజామునే స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు జరిపారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కళ్యాణోత్సవంలో ఉభయదారులుగా బొగ్గారపు సుబ్రహ్మణ్యం, ఉషారాణి, అమరావతి శ్రీనాథ్, రేవతి, కిషోర్, జీవనజ్యోతి, పోస్ట్ కృష్ణమూర్తి, ప్రవీణ్ రెడ్డి లతో పాటు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. కళ్యాణానంతరం ఆలయ వర్గాలు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిపరవశంలో మునిగిపోయింది.

# ప్రజా సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

## చిప్పగిరి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం





**చిప్పగిరి, ఆగస్టు, 6, (రిపబ్లిక్ న్యూస్)** ప్రజా సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిప్పగిరి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం గురువారం కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాల గురించి వివరించారు, మండల కన్వీనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన కూటమి ప్రభుత్వ సంక్షేమ లక్ష్యం విజయాలు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం కాజీపురం, బంటన హాల్, గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు విజయాల అవగాహన చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఖాజిపురం ఓబయ్య, జనరల్ సెక్రెటరీ కోణంకి అనిల్ కుమార్, బెల్డోన భీమ లింగప్ప, సురేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి ఎస్సీ కమిషన్ ప్రత్యేక దృష్టి

## కోసిగి మండలంలో క్షేత్రస్థాయి నిజ నిర్ధారణ 15 రోజుల్లో ఏటీఆర్ సమర్పించాలని రెవెన్యూ, పోలీసు శాఖలకు ఆదేశాలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6)**
అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కమిషన్ ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం (దాసు) తెలిపారు. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం కోల్మాన్‌పేట గ్రామంలో అసైన్డ్ భూమికి సంబంధించిన ఫిర్యాదుపై ఆయన క్షేత్రస్థాయిలో నిజ నిర్ధారణ (ఫ్యాక్ట్ ఫైండింగ్) నిర్వహించారు.
రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ ఆదేశాల మేరకు, దాసరి సంగీతమ్మ సమర్పించిన ఫిర్యాదును పరిశీలిస్తూ సర్వే నెంబర్లు 232/1, 232/2లోని 3.92 ఎకరాల అసైన్డ్ భూమిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పోలీసు శాఖ అధికారుల నుంచి వివరాలు సేకరించడంతో పాటు బాధితురాలు, గ్రామస్తులు, సంబంధిత వ్యక్తుల వాదనలు, అభిప్రాయాలను తెలుసుకుని సంఘటనపై సమగ్రంగా విచారణ చేపట్టారు. పరిశీలనలో సేకరించిన సమాచారం, అధికారుల నివేదికలు, బాధితుల వాంగ్మూలాల ఆధారంగా సమగ్ర నివేదికను రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు సమర్పిస్తామని మేకల భిక్షం తెలిపారు. నివేదికను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలపై కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. దళితుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ కట్టుబడి ఉందని, బాధితులకు న్యాయం జరిగేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూ వివాదానికి సంబంధించిన సమగ్ర చర్యల నివేదిక (ఏటీఆర్)ను 15 రోజుల్లోగా సమర్పించాలని రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఆర్డీవో అరుణ దేవి, తహశీల్దార్ వేణుగోపాల్ శర్మ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మంజునాథ్, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తూ డోర్-టు-డోర్ ప్రచారం.





**రైల్వే కోడూరు ఆగస్టు 6 రిపబ్లిక్ న్యూస్.**
తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రచారం చేయడం జరిగింది, ఓబులవారిపల్లి మండలం జీవిపురం దళితవాడలో గురువారం మాజీ సర్పంచ్ చిన్నయ్య ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం ముమ్మరంగా సాగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూడా చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్యకర్తలు నాయకులతో కలిసి గ్రామంలోని ప్రతి గడపను పలకరించి కూటమి ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి ఫలాలు సంక్షేమ పథకాలు గురించి తెలియజేస్తూ అలాగే గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటి గురించి తెలుసుకుంటూ ఆ సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది, జీవి పురం దళితవాడ గ్రామస్తులు సాయి వికాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికి సెలవుతో సత్కరించడం జరిగినది అనంతరం నూకనపల్లె గ్రామానికి చేరుకొని ఆ గ్రామంలో స్థానిక నాయకులను కలుసుకొని ఇంటింటికీ తిరుగుతూ కూటమిపాలన అభివృద్ధి సంక్షేమం భవిష్యత్తు తెలుగుదేశం ప్రజలకు చేయవలసిన కావలసిన పనుల గురించి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జీవీపురం మాజీ సర్పంచ్ అన్నయ్య మాజీ ఎంపీటీసీ అనింద్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పున్నాటి వాసుదేవ రెడ్డి, సీనియర్ నాయకుడు పిచ్చిరెడ్డి, యువ నాయకుడు భరత్ కుమార్ రెడ్డి,మైనార్టీ నాయకుడు షేక్ అక్బర్ భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేష్ ఆచారి,కోటి, బండి రమణ, గబ్బి రాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,
ఓబులువారిపల్లి మండలం +, ఎ పురం గ్రామంలో నేడు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో 'డోర్ టు డోర్' (ఇంటింటి ప్రచారం) కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి గారు, హాజరయ్యారు. గ్రామ పంచాయతీకి విచ్చేసిన ముక్కా రూపానంద రెడ్డి గారికి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.
ఈ సందర్భంగా ముక్కా సాయి వికాస్ రెడ్డి గారు, కూటమి నాయకులతో కలసి గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుండి గడిచిన రెండేళ్ల కాలంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఇటీవల ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించిన 'తల్లికి వందనం' పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి, లబ్ధిదారులకు ఎంతో మేలు చేకూరిందని తెలిపారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు దక్కాలనేదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తులో కూడా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# గుడుంబాయ్ తాండ లో టిడిపి డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం

## ఓర్వకల్లు మండలం టిడిపి కన్వీనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో



**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 06(రిపబ్లిక్ న్యూస్)**
తెలుగు దేశం పార్టీ ఉత్తర్వులు మేరకు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఓర్వకల్లు మండలం గుడుంబాయ్ తాండా గ్రామం, బూత్ నెం. 258 పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమంనిర్వహించబడింది. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం చేసిన రెండేళ్ల పాలనలో అభివృద్ధి పనులపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్న టిడిపి నాయకులు,ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండలం అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి తెలుగు దేశం పార్టీ నాయకులు , యూనిట్ ఇంచార్జుకాల్వ రజాక్ నారాయణ, అభి రామ్, గ్రామ నాయకులు గుండాల్ నాయక్, వెంకటేష్ నాయక్ బూత్ ఇంచార్జ్ మత్రు నాయక్, బాషా తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసు ఛేదన

## - అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

### రూ.15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారం స్వాధీనం






**రీపబ్లిక్ న్యూస్ నంద్యాల క్రైం , ఆగస్టు 6:** నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించి, అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.
2025 మార్చి 7న శివసాయి గార్డెన్‌లోని ఓ ఇంటిలో జరిగిన చోరీపై నమోదైన కేసులో, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఆదేశాల మేరకు, ఏఎస్పీ సుస్మిత పర్యవేక్షణలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. గురువారం రైతునగర్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, కేసులో తన ప్రమేయాన్ని అంగీకరించాడు. అరెస్టు అయిన నిందితుడు కర్ణాటక రాష్ట్రం ఉత్తర కన్నడ జిల్లా దండేలికి చెందిన జాఫర్ అలీ మహమ్మద్ హనీఫ్ సాగర్ (36)గా పోలీసులు గుర్తించారు. మరో నిందితుడు మృతిచెందగా, ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న సీఐ ఆర్. ఈశ్వరయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పి. సురేష్ కుమార్‌తో పాటు పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# జిల్లా బాలల పరిరక్షణ విభాగము ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం





**ఎమ్మిగనూరు ఆగస్టు 6 రిపబ్లిక్ న్యూస్.**
జిల్లా బాలల పరిరక్షణ విభాగము ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ నీలకంటేశ్వర ZPH school నందు 06.08.2026 తేదీన భేటీ బచావో భేటీ ఫాడహో మరియు బాల్య వివాహ నిషేధ చట్టం2006 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా సామాజిక కార్యకర్త యన్.నరసింహులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబడిన బేటి బచావో బేటి పడావో (బాలికను రక్షించండిబాలికను చదివించండి) ఈ పథకం యొక్క ప్రధానమైన ఉద్దేశము బాలికల లింగ నిష్పత్తిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింధన్నారు నేటి సమాజంలో ఆడపిల్లలంటే ఆర్థిక భారము, అనే మూఢనమ్మకాలు ఉన్నవారికి ఈ పథకం ఎంతగాను ఉపయోగ పడుతుందన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయి 21 సంవత్సరాల వివాహ వయసు వచ్చిన తర్వాతనే వివాహాలను చేయాలని తెలిపారు బాల్య వివాహలను నివారించాలంటే క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి బాల్యవివాహాల కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు దీనివల్ల గ్రామ స్థాయిలో ఎదురవుతున్నటువంటి బాలల సమస్యలు తెలుసుకోవడానికి వీలవుతుందని ఈ సందర్భంగా తెలియచేయడం జరిగింది ఈ బాల్య వివాహల వల్ల వచ్చే అనర్థాలు ఇబ్బందులు గురించి విద్యార్థులకు తెలియజేస్తూ చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం వల్ల శారీరక మరియు మానసిక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు బాల్యవివాహాలు నిర్వహిస్తే లక్ష రూపాయలు జరిమానా తో పాటు రెండు సంవత్సరాలపాటు జైలు శిక్ష ఉంటుందని మరియు నాన్బెలబుల్ వారంటీ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు కావున అమ్మాయికి 18 సంవత్సరాలు పూర్తి కావాలి అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతనే వివాహం చేయాలని సూచించడం జరిగినది. ముఖ్యంగా ఆపదలో ఉన్నటువంటి బాల బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కి తమ సమస్యలను తెలియజేసుకుంటే వారి యొక్క సమస్యలు పరిష్కరించడానికి వీలవుతుందని ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి తెలియజేయడం జరిగినది.

# వడ్డే లింగాపూర్ లో అర్ధరాత్రి కొండచిలువ కలకలం

## బోర్ల పెల్లిలో గ్రామపంచాయతీ సిబ్బందిపై కోతుల దాడి గాయాలు





**రాయికల్ మండలం ఆగస్టు,06( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డె లింగాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కొండచిలువ కలకలం రేపింది, వడ్లూరి గంగరాజు ఇంటి ఆవరణలోకి వచ్చిన పాము రెండు కోళ్లను మింగేసింది, గ్రామస్తులు పామును పట్టుకొని గ్రామానికి దూరంగా తీసుకెళ్లి పూడ్చివేశారు, వర్షాకాలంలో ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పాములు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు అధికారులు సూచించారు.

**"బోర్ల పెల్లిలో కోతుల దాడిలో కుంటాల లక్ష్మణ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు"**

రాయికల్ మండలం బోర్న పల్లి గ్రామంలో కోతులు దాడి శృతి మించుతుంది గ్రామంలో గుంపులుగా తిరుగుతూ జనావాసాల పై పడి ప్రజలను భయందో లనకు గురిచేస్తున్నాయి తాజాగా గ్రామానికి చెందిన కుంటాల లక్ష్మన్ అనే గ్రామ పంచాయతీ డ్రైవర్ పై కోతులు అకస్మాత్తుగా దాడికి పాల్పడ్డాయి దాడిలో చేతు వీపు భాగంలో గాయాలు కాగా ఆసుపత్రిలో తరలించారు గ్రామ పంచాయతీ సిబ్బంది అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవలని గ్రామస్తులు కోరుతున్నారు

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా రాయికల్ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం ఘన నివాళులు






**రాయికల్ మండలం ఆగస్టు,06( రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వినమ్ర నివాళులు.వారి ఆశయాలు, త్యాగం, సేవాస్ఫూర్తి నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. వారి చూపిన మార్గంలో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సంకల్పిద్దాం.శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం తరపున ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కి ఘన నివాళులు అర్పించిన అధ్యక్షులు మానాల వెంకటి, కార్యదర్శి కొమురోజి వెంకటరాములు,కోశాధికారి మానాల శ్రీహరి, ఉపాధ్యక్షులు పలికి రవీందర్,గౌరవాధ్యక్షులు రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, శ్రీగద్దె రాజు, వెంకటరమణ,చింతల అజయ్,రాజేశం, గట్టుపల్లి సురేష్లు వున్నారు

# రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో

## "ముర్రిపాలే ముద్దు... ఇతర పానీయాలు వద్దు"- డాక్టర్ రేవతి





**రాయికల్ మండలం ఆగస్టు,06( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 9 నెలల గర్భిణీలు, బాలింతలను సందర్శించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఆర్ బి ఎస్ కే డాక్టర్. రేవతి మాట్లాడుతూ.. పుట్టిన శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుజాత. రమాదేవి. వనిత. పద్మ. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బ్యాటరీ చోరీ కేసును ఛేదించిన జోగిపేట పోలీసులు

### నలుగురు నిందితుల అరెస్టు, చోరీ సొత్తు స్వాధీనం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6( ప్రజా రిపబ్లిక్ న్యూస్**

జోగిపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నం. 193/2026, భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్లు 331(4), 305 కింద నమోదైన ఇంటి చోరీ కేసును జోగిపేట పోలీసులు ఛేదించి, నలుగురు నిందితులను అరెస్టు చేసి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.04-08-2026 రాత్రి సమయంలో అందోల్ మండలం, దాకూర్ గ్రామానికి చెందిన పశువుల షెడ్ ప్రహరీ గేటు తాళాన్ని పగులగొట్టి లోపలికి ప్రవేశించిన నిందితులు, అక్కడ పార్క్ చేసి ఉన్న యూ-07-ఖూ-7236 నంబర్ గల ఆటోను దొంగిలించేందుకు ప్రయత్నించారు. ఆటోను తీసుకెళ్లడం సాధ్యం కాకపోవడంతో అందులోని సుమారు రూ.5,000 విలువైన ఆటో బ్యాటరీని చోరీ చేసి పరారయ్యారు.బాధితుడు షేక్ మహబూబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జోగిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా, 06-08-2026 తెల్లవారుజామున పోలీసులు పటిష్ట వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, ఎస్ఐ గిరి శ్రీకాంత్, పీసీ అరవింద్ రాథోడ్ మరియు హెచ్‌జీ సురేష్ తలేల్మ గ్రామం సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక ఆటోను ఆపి తనిఖీ చేశారు. ఆటోకు ముందు, వెనుక భాగాల్లో ఉన్న నంబర్ ప్లేట్లు గుర్తుపట్టకుండా ఉండే విధంగా బురద పూసి ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అందులో ఉన్న నలుగురిని విచారించగా, వారు సదరు నేరాన్ని చేసినట్లు అంగీకరించారు.

## రాయికల్ వడ్డెర కాలనీలో అంగన్వాడి కేంద్రానికి సిలింగ్ ఫ్యాన్

### బహుకరించిన ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్



**రాయికల్ మండలం ఆగస్టు 06( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయం పక్కన వడ్డెర కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రానికి 8,వార్డు కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్ చిన్న పిల్లల కొరకై సీలింగ్ ఫ్యాన్ గురువారం విరాళంగా ఇచ్చారు రాయికల్ లైన్స్ క్లబ్ వాసం ప్రసాద్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సభ్యుడైన పల్లికొండ గంగాధర్ కు సూచించగా చిన్నారులు, సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ విరాళం అందించినట్టు తెలిపారు లైన్స్ క్లబ్ సభ్యులు పల్లికొండ గంగాధర్ సేవలను అభినందించారు ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది పల్లికొండ గంగాధర్ కు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రొఫెసర్ జయశంకర్ ఘనంగా 92వ జయంతి కార్యక్రమం



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



అందోల్ జోగిపేట మున్సిపల్ కార్యాలయం లో తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ రావడానికి తెలంగాణ ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ గారి 92 వ జయంతి ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాల తో ఘనంగా 92 వ జయంతి ఉత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో గౌరవ మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి గారు వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) కమీషనర్ తిరుపతి గారు కౌన్సిలర్స్ రామకృష్ణ గారు, నేనావత్ మేఘరాణి గారు నాగారత్నము గౌడ్ గారు, జ్యోతి ప్రదీప్ గౌడ్ గారు, మంజుల శ్రీకాంత్ గారు రేఖ ప్రవీణ్ గారు, శోభ నారాయణ గౌడ్ గారు, శశిరేఖ అనిల్ గారు, కో ఆప్షన్ మెంబెర్స్ ముంతాజ్ బేగం అగ్బర్ గారు జీషన్ గారు టీపీవో నిహాల్ రెడ్డి గారు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ బానిస, వలస విముక్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్..

### ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్

### ధ్యానంతో మోదీజీ 3 గంటల నిద్రతో దేశసేవ చేస్తూ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తున్నారు...





**రాయికల్ మండలం ఆగస్టు06( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర పాలకుల పాలనలో తెలంగాణ ఎదుర్కొన్న బానిసత్వం, వలస విధానాల నుంచి విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ అని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. గురువారం జయశంకర్ సార్ జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణకు నిధులు, నియామకాలు, ఉద్యోగాలు, నీటి వనరుల విషయంలో జరిగిన అన్యాయాన్ని దేశానికి తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ధ్యాన గురువులు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యానాన్ని ఆచరిస్తూ రోజుకు సుమారు మూడు గంటలే నిద్రపోయినా దేశరక్షణ, అభివృద్ధే ధ్యేయంగా దేశసేవలో నిరంతరం నిమగ్నమై పని చేస్తున్నారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు మోదీజీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జాతీయవాది అనుపురం లింబాద్రి గౌడ్, మాట్లాడుతూ, ధ్యానం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, చదువులో ఏకాగ్రత కలుగుతుందని, విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో ధ్యానాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వి.డి.సి. చైర్మన్ జాతీయవాది అనుపురం లింబాద్రి గౌడ్, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్యవేణు, లయన్స్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తోట రాజేష్, రాంరెడ్డి, ధ్యాన గురువులు తులసి నర్సయ్య, లత, మమత, తేజశ్విని, సుమలత, రాజశ్రీ, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్, జియావుద్దీన్, ముజాహిద్, నీరజ, సమత, రాజం తదితరులు పాల్గొన్నారు.

# కండ్లపెల్లి ప్రభుత్వ మోడల్ పాఠశాల ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల 7వ తరగతి బాలిక అదృశ్యం?

### జగిత్యాల ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపణ

**రాయికల్ మండలం ఆగస్టు 06 ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల రూరల్ మండలం కండ్లపెల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్ నుండి నిన్న.మధ్యాహ్న సమయంలో 7వ తరగతి చదువుతున్న బాలిక అదృశ్య విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కండ్లపల్లి మోడల్ స్కూల్ సందర్శించి ఈ సందర్భంగా జిల్లా నాయకులు దుమాల గంగారాం మాదిగ మాట్లాడుతూమోడల్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న. బాలిక అదృశ్యం కావడం చాలా బాధాకరం ఇట్టి విషయాన్ని ఈరోజు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ని కలిసి వివరాలు కోరగా ప్రిన్సిపల్ నేను ట్రైనింగ్ లో ఉన్నాను నిన్న అమ్మాయి స్కూలుకు రాలేదు నేను లీవ్ ఉన్నాను వైస్.ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలోనే సంఘటన జరగడం స్తానికంగ చర్చనీయాంశంగా మారింది బాలిక మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాలికగ చెబుతున్నారు, గత కొన్ని సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం తెలంగాణ జగిత్యాల పట్టణంలోనీ పానిపురి బండి నడుపుకుంటూ జీవిస్తున్నారు వారి కూతురు రోజు చదువుకుంటూ ఇంటికి.





వస్తుంది నిన్నటి రోజు ఐదు 6 గంటల వరకు చూసినప్పటికీ కూడా ఇంటికి రాకపోవడంతో బాలిక తల్లిదండ్రులు మోడల్ స్కూల్ సిబ్బందికి ఫోన్ చేయగా అప్పుడే వచ్చినారు అని చెప్పడంతో పేరెంట్స్ తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేయగా బాలిక అదృశ్యం.కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలిక ఆచూకీ కోసం విచారణ చేపడుతున్నట్లు తెలుస్తుంది

ఇక్కడ స్పష్టంగా మోడల్ స్కూల్ ఉద్యోగుల సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండడంతోనే ఈ ఘటన జరిగినట్టు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు

ఈ విషయంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత ఉన్నతాధికారులు మోడల్ స్కూల్ సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా పక్షాన డిమాండ్ చేశారు

పోలీసు ఉన్నత అధికారులు దృష్టి పెట్టి బాలిక ఆచూకీ తొందరనే కనుగొని బాలికను తల్లిదండ్రులకు అప్పజెప్పాలని వారు కోరుతున్నారు

ఈ కార్యక్రమంలో బెజ్జంకి సతీష్ మాదిగ ఎమ్మార్పీ జిల్లా నాయకులు బొల్లె అనిల్ మాదిగ సంగేపు ముత్తు మాదిగ బొల్లారం దివాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల గుండెల్లో ప్రజా యుద్ధ నౌక

## గద్దర్ 3వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన సాకే హరి

**అనంతపురం ఆగస్టు 06,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రజల కోసం చేసిన పోరాటాలు మరిచి పోలేనివని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ కు ఘన నివాళులు అర్పించారు.

### అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు

ఈ సందర్భంగా నాయకులు చంద్ర చర్ల హరి, దావీదు,సుగుమంచి శ్రీనివాసులు, కేపీ రాజు శిరీషాల అంజి మాట్లాడుతూ.. గద్దర్ ప్రజా కళాకారుడిగా కవిగా విప్లవకారుడుగా తన ఆటపాట మాటలతో ప్రజలను నిత్యం చైతన్యవంతులను చేశారన్నారు.ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజలపై జరుగుతున్న అన్యాయాలు ,దౌర్జన్యాలు, అంటరానితనానికి వ్యతిరేకంగా చివరి వరకు పోరాడిన నాయకుడన్నారు.

### గద్దర్ విగ్రహాలను ఉమ్మడి రాష్ట్రాల్లో నెలకొల్పాలి

ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నందుకు ప్రభుత్వం కక్ష కట్టి చంపాలని ప్రయత్నించినప్పటికీ భయపడకుండా చివరిదాకా పేద ప్రజల కోసమే నిలబడ్డారన్నారు.ఉమ్మడి రాష్ట్రాల్లో గద్దర్ పేరు తెలియని వారు లేరంటే ఎంతటి గొప్ప కళాకారుడు అర్థం చేసుకోవచ్చున్నారు. గద్దర్ విగ్రహాలను ఉమ్మడి రాష్ట్రాల్లో నెలకొల్పాలని ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో వివిధ కుల ప్రజాసంఘాల నాయకులు ముత్యాలప్ప, అనిల్,, రామాంజనేయులు, శ్రీధర్, అంకె హరి,నాగన్న తదితరులు పాల్గొన్నారు.



# నేడు పార్లపల్లి టీటీడీలో ప్రత్యేక పిజిఆర్ఎస్

**హాజరుకానున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా, జిల్లా ఎస్పీ సునీల్ సేరాన్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**



**బండి ఆత్మకూరు, ఆగస్టు 6, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం పార్నపల్లి గ్రామ శివారులో ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో నేడు ప్రత్యేక పిజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ పద్మావతి తెలిపారు. ఇందులో భాగంగా ఆమె గురువారం విలేకరులతో మాట్లాడారు. వన్ వీక్ వన్ కాన్స్టెన్సీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పార్నపల్లి టీటీడీ కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియాతో పాటు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరిస్తారని ఆమె తెలిపారు. వారితోపాటు జిల్లా ఎస్పీ సునీల్ సెరాన్ హాజరుకానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తహసిల్దార్ కోరారు.

## నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్

# గోపాల్‌రావు ఇంటిపై ఏసీబీ దాడులు

**ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న ఆరోపణలు..**

**ఏకకాలంలో ఆరు చోట్ల సోదాలు.. కర్నూలులో మూడు విలాసవంతమైన భవనాలు, ఐదు స్థలాలు గుర్తింపు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6)** నంద్యాల జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గోపాల్‌రావు నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన ఆరు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. కర్నూలు సమీపంలోని పెద్దపాడు వద్ద మైత్రి హోంలో నివాసం ఉంటున్న గోపాల్‌రావుపై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కర్నూలు ఏసీబీ ఇన్‌చార్జి డీఎస్పీ సీతారామరావు ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. డీఎస్పీ సీతారామరావు వెల్లడించిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు కర్నూలులో గోపాల్‌రావుకు చెందిన మూడు విలాసవంతమైన భవనాలు, ఐదు ఖాళీ స్థలాలను గుర్తించారు. వీటి బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 2.80 కోట్లుగా అంచనా వేశారు. ఇంకా మిగిలిన ఐదు ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయని, బ్యాంకు లాకర్, బంగారం, వెండి తదితర ఆస్తుల వివరాలను ఇంకా లెక్కించాల్సి ఉందని డీఎస్పీ తెలిపారు. అలాగే గోపాల్‌రావు నివాసంలో విలువైన హోమ్ థియేటర్‌ను కూడా అధికారులు గుర్తించినట్లు వెల్లడించారు. ఏసీబీ సోదాలు కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

# వేదవతి ప్రాజెక్టు పనులు, భూసేకరణ వేగవంతం

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి -ఏడాదిన్నరలో ప్రాజెక్టు పూర్తి లక్ష్యం**

**80 వేల ఎకరాలకు సాగునీరు - ప్రతి 15 రోజులకు పురోగతిపై సమీక్ష**





**ఆలూరు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6)** వేదవతి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణతో పాటు నిర్మాణ పనులను వేగవంతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం అమృతాపురం గ్రామం వద్ద వేదవతి ప్రాజెక్టు పంప్ హౌస్-1 ఏర్పాటయ్యే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేదవతి (హగరి) నదిలో నాలుగు నుంచి ఐదు నెలల పాటు ప్రవహించే నీటిని నిల్వ చేసి వినియోగించుకునేలా ప్రాజెక్టును రూపొందించామని చెప్పారు. నది నుంచి లిఫ్ట్ ద్వారా నీటిని హాలహర్వి రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి మొలగవల్లి రిజర్వాయర్‌కు తరలించే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఈ రెండు రిజర్వాయర్లలో కలిపి 3 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉంటుందని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖ అంచనాల ప్రకారం వేదవతి నది నుంచి 6 నుంచి 7 టీఎంసీల వరకు నీటిని వినియోగించుకునే అవకాశం ఉందని, మొలగవల్లి రిజర్వాయర్‌కు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా అదనపు నీటి సరఫరా కోసం అవసరమైన పంపింగ్ వ్యవస్థ, పైప్‌లైన్ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టు పనుల్లో ఇప్పటివరకు సుమారు 10 శాతం పూర్తయ్యాయని, మొత్తం 4 వేల ఎకరాల భూసేకరణ అవసరముండగా ఇప్పటికే 500600 ఎకరాలు సేకరించామని చెప్పారు. బడ్జెట్ విడుదలైన వెంటనే మరో 600 ఎకరాల భూసేకరణను ఒకటి నుంచి రెండు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రాజెక్టు పురోగతిని సమీక్షిస్తూ, భూసేకరణ మరియు నిర్మాణ పనులను వేగవంతం చేసి గరిష్ఠంగా ఏడాదిన్నరలో ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే సుమారు 80 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. అనంతరం ఆలూరు మండలం అరికెర గ్రామం వద్ద వేదవతి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఇరిగేషన్ ఎస్ఈ శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# బలపనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**లీప్ యాప్‌లో సకాలంలో వివరాలు నమోదు చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, ఆగస్టు 06 (రిపబ్లిక్ న్యూస్):**
పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంపు, డ్రాపౌట్‌ల నివారణతో పాటు లీప్ యాప్‌లో సమాచారాన్ని సకాలంలో, ఖచ్చితంగా నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం పాణ్యం మండలం బలపనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల నిర్వహణ, లీప్ యాప్‌లో నమోదవుతున్న వివరాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాల మెరుగుదలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి పాఠశాల కేటాయించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశిత గడువులోగా పూర్తి స్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి నెల లీప్ యాప్‌లో నమోదయ్యే సమాచారం ఖచ్చితంగా, సకాలంలో ఉండేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులందరి వివరాలను లీప్ యాప్‌లో పూర్తిస్థాయిలో నమోదు చేయడంతో పాటు యాప్ వినియోగంపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థుల నమోదు పెంపు, డ్రాపౌట్‌ల పూర్తిస్థాయి నివారణ, అవుట్ ఆఫ్ స్కూల్ పిల్లల గుర్తింపు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం మెరుగుదలపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు నిరంతరం దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు, వంటశాల నిర్వహణను తనిఖీ చేసి విద్యార్థులకు పోషకాహారం నాణ్యంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా ప్రమాణాలను ప్రతి పాఠశాల తప్పనిసరిగా సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేపీఐల అమలులో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు ప్రతిభా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్‌తో హరిత, కాలుష్యరహిత పాఠశాలలే లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, ఆగస్టు 06 (రిపబ్లిక్ న్యూస్):**
విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకుని అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం పాణ్యం మండలం నెరవాడలోని బి.సి. రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, పాఠశాల ఆవరణలో నిర్వహించిన అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో దాదాపు 1,625 మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో దాదాపు గంటసేపు మమేకమైన కలెక్టర్, విద్య, వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షల సన్నద్ధత, సామాజిక విలువలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రేరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెరుగైన మార్కులతో పాటు విశ్లేషణాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యం, కమ్యూనికేషన్ సామర్థ్యం కూడా విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుంటూ సందేహాలను నిర్భయంగా నివృత్తి చేసుకోవాలని, పీర్ గ్రూప్ లెర్నింగ్, గ్రూప్ డిస్కషన్ల ద్వారా విజ్ఞానాన్ని మరింత విస్తరించుకోవాలని సూచించారు. వైఫల్యాలను నిరాశగా కాకుండా విజయానికి పునాదిగా మలుచుకోవాలని, భవిష్యత్తులో సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా, ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు సంగీతం, క్రీడలు, నృత్యం, కళలు వంటి సహపాఠ్య కార్యక్రమాల్లో కూడా ప్రతిభ కనబరిస్తే సంపూర్ణ వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాలలో మెరిట్ ఆధారంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా కృషి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పాఠశాలల్లో చేపడుతున్న అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్, నెట్ జీరో కాన్సెప్ట్ వంటి కార్యక్రమాలు భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. కార్బన్ పదార్థాల తగ్గింపు, వ్యర్థాల రహిత పాఠశాలల ఏర్పాటు, వర్షపు నీటి సంరక్షణ, సహజ వనరుల పరిరక్షణ లక్ష్యంగా ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేసి ప్రతి నీటి చుక్కను భూగర్భంలోకి ఇంకించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తడి వ్యర్థాలతో కంపోస్ట్ తయారు చేసి మొక్కలకు ఎరువుగా వినియోగించడం, పొడి వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా జీరో వేస్ట్ నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పచ్చ, నీలం, ఎరుపు రంగుల డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసి వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వెంటనే బోర్‌వెల్, మోటార్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మరుగుదొడ్ల మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. 'క్యాచ్ ది రెయిన్', 'జలధార-జలహారతి' కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, పౌర బాధ్యత వంటి అంశాల్లో నెరవాడ బి.సి. రెసిడెన్షియల్ పాఠశాలను ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, విద్యార్థులు, ప్రిన్సిపాల్, స్కూల్ కమిటీ సభ్యులు, ఏపీడీ, స్థానిక ఎంఈఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల మందపై పెద్దపులి దాడి

**రెండు ఆవులు మృతి -భయంతో పరుగులు తీసిన పశువుల కాపర్లు**





**బండి ఆత్మకూరు, ఆగస్టు 6, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని ఓంకార క్షేత్ర సమీపంలో ఆవుల మందపై పెద్దపులి దాడి చేసింది. దీంతో రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. బండి ఆత్మకూరు అటవీ రేంజి పరిధిలో ఉన్న సింగవరం గ్రామానికి చెందిన ఆముదాల చెరువు వద్ద గురువారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసి రెండు ఆవులను చంపి వేయడం జరిగింది. గడివేముల మండలం గని గ్రామానికి చెందిన పశువుల కాపరులు వర్షాభావ పరిస్థితుల వల్ల అక్కడ పశువులకు త్రాగునీరు, మేత లేకపోవడంతో ఆవులు మేపుకునేందుకు బండి ఆత్మకూరు మండలానికి వలసగా వచ్చారు. సుమారు 500కు పైగా ఆవులు ఉన్నాయి. అయితే పశువుల కాపర్లు ఆవుల మందను రాత్రి వేళలో ఆముదాల చెరువు వద్ద నిలుపుకోవడంతో తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసింది. దీంతో పశువుల కాపర్లు భయాందోళనకు గురయ్యారు. ఆవులు సైతం భయంతో చెల్లాచెదురుగా పరుగులు పెట్టాయి. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా సెక్షన్ ఆఫీసర్ నాగరాజుతో పాటు సిబ్బంది కలిసి సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి పెద్దపులి దాడి ఘటనను పరిశీలించారు. పార్నపల్లె పశువైద్యాధికారి జోష్ణ ఘటనా స్థలానికి వెళ్లారు. చనిపోయిన ఆవులకు ఆమె శవ పరీక్షలు చేశారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవులు సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన తెలుగు సుబ్బరాయుడు, లక్కబోయన శ్రీనువాసులుకు చెందినవిగా గుర్తించడం జరిగిందనీ రేంజర్ తెలిపారు. పులి దాడిలో మరణించిన ఆవుల యజమానులకు అటవీ శాఖ తరుపున నష్టపరిహారాన్ని అందజేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామనీ ఆయన హామీ ఇచ్చారు. తర్వాత చనిపోయిన ఆవులకు అటవీ అధికారులు అంతిమ సంస్కారాలు చేయించడం జరిగింది. పెద్దపులి ఈ ప్రాంతంలో మళ్లీ సంచరించే అవకాశం ఉన్న కారణంగా, సింగవరం జి సి పాలెం, నెమళ్ల కుంట లింగాపురం, నాయిని చెరువు, రామాపురం సోమయాజుల పల్లె మణికంఠపురం గ్రామాలకు చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరించారు. పశువుల కాపర్లు పశువులు మేపుకోవడానికి అటవీ సమీపానికి వెళ్లరాదనీ వారు సూచించారు. వారి వెంట అటవీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com